ప్రజాశక్తి

శనివారం 9 ఆగస్టు 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వేగం పుంజుకున్న సేద్యం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

- డెల్టాలో వరి, మెట్టలో పత్తికి ప్రాధాన్యం
- మిర్చి సాగుకు రైతుల విముఖత

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఖరీఫ్ సాగు వేగం పుంజుకుంది. రెండు జిల్లాల పరిధిలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ సాగు పనులు రైతులు వేగిరపర్చారు. పల్నాడు జిల్లాలో మొత్తం 4.55 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగవుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు లక్ష ఎకరాల్లో సాగైంది. మిర్చి సాగుపై రైతులు తటపటాయిస్తున్నారు. ఎక్కువ మంది రైతులు పత్తి, వరి, కంది, మొక్కజొన్న సాగుపై దృష్టి పెట్టారు. గుంటూరు జిల్లాలో డెల్టా పరిధిలో వరి సాగు ఉధృతంగా సాగుతోంది. పత్తి, మొక్కజొన్న, అపరాల సాగుపై రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. నాగార్జున సాగర్‌లో గరిష్ట నీటి మట్టం 590 అడుగులు కాగా శుక్రవారం రాత్రి 589 అడుగుల వద్ద నీటి నిల్వ ఉంది. ఇప్పటికే సాగర్ కాల్వలకు నిత్యం 15 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. అంతేగాక పులచింతల జలాశయం కూడా దాదాపుగా నిండటంతో డెల్టాకు ఈ ఏడాది నీటి ఎద్దడి దాదాపుగా ఉండదంటున్నారు. ప్రస్తుతం అటు సాగర్ ఆయకట్టులో, ఇటు డెల్టాలో నీటి ఎద్దడి తొలగిపోవడం వల్ల గత వారం రోజుల్లో సాగు ఊపందుకుంది.

గుంటూరు జిల్లాలో జిల్లా మొత్తం మీద ఈఏడాది ఖరీఫ్‌లో 2.25 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు లక్షా 10 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలసాగు జరిగింది. ప్రధానంగా 85 వేల ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఎక్కువ మందిరైతులు వరి వెదపద్ధతిలో సాగు చేశారు. కొంత మంది నాట్లు వేసే పద్ధతిని అవలంభిస్తున్నారు. ప్రస్తుతం తాడికొండ, ప్రత్తిపాడు, పొన్నూరు నియోజకవర్గంలోని చేబ్రోలు, పెదకాకాని మండలాల్లో 20 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. మరో ఐదు వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేశారు. పల్నాడు జిల్లాలో 4.5 లక్షల విస్తీర్ణంలో సాగు చేయాల్సిఉండగా 95 వేల ఎకారల్లోనే వివిధ రకాల పంటలను సాగు చేశారు. ప్రధానంగా ఈ ఏడాది మిర్చిసాగుకు విముఖత వ్యక్తం చేస్తున్న రైతులు ప్రత్తి, కంది, మొక్కజొన్న, శనగ పంటల సాగు

▶ 2లో

ఘటనా స్థలిలో రాళ్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి విలేకరి ఇంటిపై రాళ్లతో దాడి

ప్రజాశక్తి అచ్చంపేట

అచ్చంపేట మండల కేంద్రంలో ప్రజాశక్తి విలేకరిగా పనిచేస్తున్న గుంజి రవికుమార్ ఇంటి మీద గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు గంటల ప్రాంతంలో దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు టి.హనుమంతరావు డిమాండ్ చేశారు. దాడి జరిగిన స్థలాన్ని శుక్రవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ అచ్చంపేటలో 20 ఏళ్ల నుండి ప్రజాశక్తి విలేకరిగా, ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రశ్నించే ప్రజా గొంతుకుగా గుంజి రవికుమార్ పనిచేస్తున్నారని చెప్పారు. ఇలాంటి వారికే రక్షణ లేకుంటే, సామాన్యులకు ఏమి రక్షణుంటుందని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ వాటి పరిష్కారానికి కృషి చేసే విలేకరులకు అటు అధికారులతో, ఇటు ప్రజలతో నిత్యం మాట్లాడాల్సిన అవసరం ఉంటుందని, విషయమేమైనా ఉంటే సంబంధిత అధికారులతో చర్చించే ప్రయత్నం చేయాలేగాని భౌతిక దాడులకు దిగడం సరికాదని అన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. ప్రశ్నించేవారిని దాడుల ద్వారా ఆపలేరన్నారు. తాజా ఘటనపై పోలీసుల స్పందించాలని, నిందితులను వెంటనే పట్టుకోవాలని కోరారు. దీనిపై తాము ఇప్పటికే సిఐకు వివరించామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు, విలేకరి రవికుమార్ కుటుంబీకులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్‌ను తక్షణం ఉపసంహరించుకోవాలి

- భవిష్యత్‌లో అన్ని రాష్ట్రాల్లోనూ ఓట్లు తొలగించే ప్రమాదం
- ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని బిజెపి అక్రమ పద్ధతులు
- రాజ్యాంగ విరుద్ధంగా ఎన్నికల కమిషన్ చర్యలు
- ప్రమాదంలో పడిన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి
- గుంటూరు, నరసరావుపేటలో సిపిఎం నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ఎన్నికల సంఘం బీహార్‌లో అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్)ను తక్షణమే ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ శుక్రవారం స్థానిక శంకర్ విలాస్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించి, అనంతరం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపట్టిన ఓట్ల తొలగింపు ప్రక్రియ బీహార్‌కే పరిమితం కాదని, భవిష్యత్‌లో అన్ని రాష్ట్రాలకూ వస్తుందని అన్నారు. బిజెపి 2024 ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గెలవలేకపోవటంతో త్వరలో జరిగే బీహార్ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని, ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ పద్ధతులకు పాల్పడుతోందని విమర్శించారు. ఓటర్లు నమోదుకు ఆధార్, రేషన్‌కార్డు, ఓటరు

▶ 2లో

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని, అన్ని పార్టీలు ప్రజాస్వామ్యయుతంగా ఉన్నా ఆర్‌ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తున్న బిజెపి మాత్రం ప్రజాస్వామ్యానికి అనుగుణంగా లేదని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ విమర్శించారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి, హక్కులకు వ్యతిరేకంగా బిజెపి వ్యవహరిస్తోందని అన్నారు. ఆ పార్టీకి వ్యతిరేకులైన వారి ఓట్లను తొలగించేందుకు ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని దుయ్యబట్టారు. ఎన్ఆర్‌సి,

▶ 2లో

గుంటూరులో నిరసన తెలుపుతున్న కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం, వివిధ సంఘాల నాయకులు

నరసరావుపేటలో నిరసన తెలుపుతున్న, సిపిఎం, ఇతర పార్టీలు, సంఘాల నాయకులు

వేగం పుంజుకున్న సేద్యం

(మొదటి పేజీ తరువాయి)

వైపు దృష్టి సారించారు. లక్ష ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా ఉండగా ఇప్పటి వరకు కేవలం వెయ్యి ఎకరాల్లోనే వరి నాట్లు వేశారు. మిర్చి, పొగాకు సాగు విషయంలో ఎదురయిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నల్లబర్లీ పొగాకు, మిర్చి సాగుపై రైతులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. అధికారులు కూడా నల్లబర్లీ పొగాకు సాగు చేయవద్దని ప్రకటించారు. చిలకలూరిపేట, వినుకొండ, నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు దాదాపు 80 వేల ఎకరాల్లో ప్రత్తి సాగు చేశారు. 50 వేల ఎకరాల్లో కంది సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 5 వేల ఎకరాల్లో సాగు చేశారు. మరో 10 వేల ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేసినట్లు అధికారులు తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టినా మళ్లీ రానున్న 15 రోజుల్లో అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందని ఇందువల్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈఏడాది ఖరీఫ్ మొదటి దశలోనే వరదలు రావడం వల్ల కృష్ణానదీ తీర ప్రాంతంలో పంటల సాగుపై రైతులు ఆచితూచి వ్యహరిస్తున్నారు.

బాలికపై అత్యాచార యత్నం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నీడమర్రులోని టిట్కో గృహ సముదాయంలో బాలికపై యువకుడు అత్యాచారయత్నం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండడాన్ని గమనించిన 25 ఏళ్ల ఇంద్ర బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో బాలిక భయంతో కేకలు పెట్టింది. గమనించిన స్థానికులు వచ్చి యువకుణ్ణి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసుల కేసు నమోదు చేశారు.

కట్నం వేధింపులపై కేసు

ప్రజాశక్తి - తెనాలి

కట్నం వేధింపులపై పట్టణ వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక సాలిపేటకు చెందిన హారికకు హైదరాబాద్‌కు చెందిన అరవింద్‌తో కొంతకాలం క్రితం వివాహమైంది. తనను భర్త అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నాడని హారిక పోలీసులను ఆశ్రయించగా శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు.

ఓటర్ల జాబితాలపై పరిశోధన జరగాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలో ఓటర్ల జాబితాలపై పరిశోధన జరాగాలని సోషల్ యాక్టివిస్ట్ ఈదర గోపీచంద్, బిసి ఉద్యమ నేత డి.ఏడుకొండలు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024 ఎన్నికలలో పలు అవకతవకలు, ఈవియం ట్యాంపరింగ్ జరిగిందన్న అనుమానాలు గత ఏడాది నుంచి ఉన్నప్పటికీ, వాటికి మరింత బలం చేకూర్చే గట్టి ఆధారాలను గురువారం ఢిల్లీలో రాహుల్ గాంధీ జాతీయ మీడియా ఎదుట ప్రదర్శించడం అభినందనీయమని కొనియాడారు. మధ్య బెంగుళూరులోని మహదేవ్‌పుర అసెంబ్లీ స్థానం ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ నుండి రాబట్టి 6నెలలు శోధించి, 5 రకాల పద్ధతులలో మొత్తం లక్షకు పైన దొంగ ఓట్లు చేర్పించడాన్ని రాహుల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారన్నారు. ఇలాంటి ఓట్ల చోరీ వలన 32,707 ఓట్ల స్వల్ప తేడాతో బిజెపి గెలుపొందిందని, ఇలాంటి మోసాలు అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల్లో జరిగాయని రాహుల్ చెప్పారన్నారు. ఈ ఆరోపణలను సుమోటోగా తీసుకుని ఎన్నికల కమిషన్ సూటి జవాబు ఇవ్వాల్సింది పోయి, ప్రమాణ పత్రంపై సంతకం చేసి ఇమ్మని వంక పెట్టటం బాధ్యతారాహిత్యంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సుదీర్ఘ పరిశోధన స్ఫూర్తిగా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో పరిశోధనలు జరిగి బిజెపికి అనుకూలించేలా ఎన్నికల కమిషన్ చేసిన దొంగ ఓట్ల చేర్పింపు కుంభకోణాలను దగాపడ్డ వైసిపి ఇతర పార్టీలు వెలుగు లోకి తీసుకురావాలని కోరారు దానితో పాటు రెడ్ బుక్ రాజ్యాంగ దౌర్జన్యాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవాలను నిర్వహించడానికి పోలీస్ పరేడ్ మైదానాన్ని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. వేడుకల సందర్భంగా పోలీస్ బలగాలు నిర్వహించే పోలీస్ కవాతు ప్రదేశాన్ని, కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చే ప్రముఖులకు, ఔత్సాహికులకు అవసరమైన విధంగా గ్యాలరీల ఏర్పాటు ప్రదేశం, ఆయా శాఖలకు చెందిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు ప్రదేశం మొదలగు వాటిని పరిశీలించారు. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. పరిశీలనలో అదనపు ఎస్‌పి హనుమంతు, డిఎస్‌పిలు అరవింద్, ఏడుకొండలరెడ్డి, ఎస్‌బి సిఐ అలహరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్‌ను తక్షణం ఉపసంహరించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్డులుంటే సరిపోతుందని, కానీ బీహార్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియలో ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు తాత, ముత్తాతల నాటి గుర్తింపు కావాలని ఎన్నికల సంఘం చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. స్వతంత్రంగా వ్యవహరిచాల్సిన కేంద్ర ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకొని అప్రజాస్వామిక పద్ధతుల్లో, ప్రధానంగా వలస కార్మికులు, మైనార్టీల ఓట్లు షుమారు 70 లక్షల ఓట్లు తొలగించారని తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ ఇప్పటికే స్వతంత్రంగా వ్యవహరించాల్సిన సిబిఐ, ఈడీ వంటి సంస్థలు బిజెపి జేబు సంస్థలుగా మారాయన్నారు. ఎన్నికల సంఘం కూడా ఇదేమాదిరిగా మారితే రాజ్యాంగాన్ని అపహస్యం పాలవుతుందని చెప్పారు. ప్రత్యేక హోదా సాధాన సమితి నాయకులు అవధానుల హరి, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు, రేట్‌పేయర్స్ అసోసియేషన్ నాయకులు సదాశివరావు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతిఒక్క పౌరుడి హక్కు అని, దానినే అపహాస్యం చేసే పద్ధతులలో ఎన్నికల సంఘం వ్యవహరించటం సరికాదని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.ముత్యాలరావు, ఎం.ఎ.చిష్టి, బి.లక్ష్మణరావు, కె.శ్రీనివాసరావు, బి.సత్యనారాయణ, షేక్ ఖాశీం షహీద్, జి.రమణ, ఎ.కళ్యాణి, జి.శేషగిరిరావు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

సిఎఎను దొడ్డిదారిన అమలు చేసి దేశ ప్రజల ఓటు హక్కును, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు.

సమావేశం అనంతరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేయగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ దేశంలో పుట్టిన ప్రతి పౌరునికీ ఆధార్, ఓటు, రేషన్ కార్డ్ ఇలా అన్ని రకాల కార్డులను ప్రభుత్వం మంజూరు చేసి గుర్తింపు ఇచ్చిందని, ఆ కార్డులను ఓటు వేసేందుకు చెల్లుబాటు కావని ఎన్నికల కమిషన్ చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ చేతిలో ఎన్నికల కమిషన్ కీలుబొమ్మ అయ్యిందని విమర్శించారు. పాన్ కార్డు, ఓటు కార్డు, రేషన్ కార్డు, చివరికి కరెంటు బిల్లు చూపి కూడా ఓటు వేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. దేశాన్ని మత రాజ్యంగా మార్చలనే కుట్రలో ఇవన్నీ భాగమని, ఒకే ఎన్నిక, ఒకే పార్టీ, ఒకే నాయకుడు అనే నినాదంతో ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి ప్రత్యేక ఎజెండాతో వ్యవహరిస్తున్నాయని చెప్పారు. ఈ చర్యలను తిప్పి కొట్టడం ద్వారా దేశానికి ప్రాణవాయువైన ఎన్నికల హక్కులను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం

సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

నాయకులు డి.శివకుమారి, జి.మల్లీశ్వరి, కె.రామారావు, రాంబాబు, సుభాష్ చంద్రబోస్, షేక్ సిలార్ మసూద్, కె.ఆంజనేయులు, సయ్యద్ రబ్బాని, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ బాష, ఎంసిపిఐ (యు) నాయకులు రెడ్ బాషా, వివిధ సంఘాల నాయకులు కరిముల్లా, జిలాని మాలిక్, కృష్ణ, విసికె పార్టీ నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల్లేవు.. హామీల అమలు లేదు..

- డిపిఆర్‌ల అమలుపై అస్పష్టత
- గ్రామాల్లో అధ్వానంగా డ్రెయినేజీ, రహదార్ల దుస్థితి
- విద్యుత్ సరఫరాలోనూ నిత్యం అంతరాయాలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు తూర్పువీధిలో రోడ్డు దుస్థితి

రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం సవివర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ల రూపకల్పన, అమలుపై స్పష్టత కరువైంది. రాజధాని అమరావతి నిర్మాణానికి సమాంతరంగా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు డిపిఆర్‌లు రూపొందించాలని రాజధాని ప్రాంత ప్రజలు చాలా కాలంగా కోరుతున్నారు. రాజధాని నిర్మాణం పూర్తయితే గ్రామాల సంగతి పట్టించుకునే వారుండరని ఆందోళన చెందుతున్నారు. రాజధాని నిర్మాణంతో పాటు గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతో స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ సూచన మేరకు సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు ఆధ్వర్యంలో అధికారులు రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో హెచ్‌ఎస్‌ఆర్ కల్యాణ మండపంలో మార్చి 24న సమావేశం నిర్వహించారు. సమావేశంలో రైతులు,రైతు కూలీలు, ఇతరులతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. రాజధాని నిర్మాణంతో పాటు గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు 2014లో భూ సమీకరణ సమయంలో ఇచ్చిన ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగ యువతకు రూ.25 లక్షల రుణ సౌకర్యం లాంటి హామీలను అమలు చేయాలని రైతులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో కోరారు. నెలలు గడుస్తున్నా డిపిఆర్‌ల రూపకల్పన, అమలుపై స్పష్టత లేదని రాజధాని వాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాజధానిలోని అనేక గ్రామాల్లో ఇప్పటికీ సరైన వసతులు లేవు. అంతర్గత రహదారులు, మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వానంగా ఉన్నాయని వారు అంటున్నారు. అనంతవరం, ఐనవోలు, మందడంలో తాగునీరు సక్రమంగా సరఫరా కావడంలేదు. కృష్ణానదికి సమీపంలో ఉన్న మందడంలో నీటి సరఫరా కోసం రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారు. విద్యుత్ సరఫరాలోనూ అవాంతరాలు నిత్యకృత్యమయ్యాయని వాపోతున్నారు.

వర్షాకాలంలో పెదపరిమిలోని కోటేళ్లవాగు, పెదపరిమి - నెక్కల్లు మధ్య వాగు, పెదపరిమి - నీరుకొండ వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఇలా..ప్రతి గ్రామంలోనూ అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం గ్రామాల స్థితిగతులపై డిపిఆర్‌లు రూపొందించి అమలు చేయాలని వారు కోరుతున్నారు. కాగా ఆగస్టు నెలాఖరుకు డిపిఆర్‌లు సిద్ధమవుతాయని, త్వరలో టెండర్లు పిలుస్తామని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ చెబుతున్నారు. రూ 900 కోట్లతో రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని విజయవాడలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో కొద్దిరోజుల క్రితం జరిగిన సమావేశంలో చెప్పారు. ఈ నేపథ్యంలో డిపిఆర్‌ల రూపకల్పన, అమలు త్వరితగతిన జరగాలని రాజధాని వాసులు కోరుతున్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని తాళ్లూరు, పెదకూరపాడు సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్తు కోత విధిస్తున్నట్లు ఆ శాఖ ఏఈ రామకృష్ణ శుక్రవారం తెలిపారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తామని, వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

గంజాయి వ్యాపార గుట్టురట్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గంజాయి విక్రయిస్తున్న వారిని పట్టుకొని పోలీసులు

గుట్టు చప్పుడు లేకుండా రహస్యంగా సాగుతున్న గంజాయి వ్యాపారాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు గుట్టు రట్టు చేసి విక్రయ దారులను కటకటాల్లోకి పంపించారు. వివరాలలోకి వెళితే శుక్రవారం సాయంత్రం గంజాయి అమ్ముతున్నారు అనే సమాచారం గుంటూరు జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి.అరుణ కుమారికి రావడంతో పి & ఈఐ, ఇ.ఎస్.టి.ఎఫ్ గుంటూరు, అసిస్టెంట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఇ.మారయ్యబాబు, ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బి.నయనతార, ప్రత్తిపాడు పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు చేయగా తుమ్మల పాలెం గ్రామంలో మూసివేసి ఉన్న ఓల్డ్ బేరింగ్ కంపెనీ వద్ద ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ, గంజాయి విక్రయిస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన దీపక్ శెట్టి, మన పబాన్ బెహరా అను ఇద్దరు వ్యక్తులను, పార్వతీపురం, బోయపాలెం గ్రామానికి చెందిన జగన్ కుమార్ మాలిక్ భార్య లక్ష్మీ లతా మాలిక్‌లతో కలిసి గంజాయి విక్రయిస్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. ఒక్కొక్కరి వద్ద 500, 500, 557 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బి.నయనతార మాట్లాడుతూ ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడులలో

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని ఆటోనగర్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న గుంటూరు పరమాయి కుంటకు చెందిన రాచకొండ బుల్లిబాబు (32) తెల్లవారు జామున టీ త్రాగటం కోసం రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు వెళుతున్న లారీ నాయుడు హెూటల్ సమీపంలో యువకుడిని ఢీ కొట్టింది. దీంతో బుల్లి బాబు అక్కడికి అక్కడే మృతి చెందాడు. పోలీసులు వెంటనే సమాచారాన్ని అందుకుని లారీ డ్రైవర్ను అదుపులోనికి తీసుకోవాలని ప్రయత్నించగా లారీ వదిలి వెళ్ళి పారిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిఐ టి.పి.నారాయణస్వామి తెలియజేశారు.

ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పులివెందులలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడిని ఖండిస్తూ నియోజక వర్గ ఇన్‌చార్జి బాలసాని కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ చల్ల హనుమంత్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, దాడులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు దారం అశోక్ కుమార్ యాదవ్, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో అలిగి వచ్చిన విద్యార్థినిని తల్లికి అప్పగించిన రైల్వే పోలీసులు

ప్రజాశక్తి - రాజుపాలెం

ఇంట్లో అలిగి తిరుపతి నుంచి వచ్చిన విద్యార్థిని రైల్వే పోలీసులు తల్లికి శుక్రవారం అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి. తిరుపతిలోని ఒక ప్రైవేట్ కాలేజీలో అటెండర్‌గా పనిచేస్తున్న ఆవుల ఆంజనేయమ్మ కుమారుడు సాయి మూడో తరగతి చదువుతున్నాడు. ప్రతిరోజు పాఠశాలకు వెళుతూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో ఆరో తేదీన పాఠశాలకు వెళ్లిన సాయి రైల్వే స్టేషన్‌కు వెళ్లి హైదరాబాద్ రైలు ఎక్కి నరసరావుపేటలో దిగబోయాడు. రైల్వే పోలీసులు సాయిని ఆపారు. వివరాలు అడిగి తెలుసుకోక నాది తిరుపతి మా అమ్మ తిరుపతిలో కాలేజీలో అటెండర్‌గా పనిచేస్తుందని మా నాన్న మా అమ్మను వదిలేసి వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని విషయాన్ని తెలియపరచడంతో నరసరావుపేట రైల్వే పోలీసు తల్లి వచ్చేవరకు రాజుపాలెం మండలం కొండమోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న చిల్డ్రన్ హోంలో చేర్పించారు. ఈ విషయాన్ని తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వడంతో అదే పోలీస్ స్టేషన్లో సాయి విద్యార్థి మిస్సింగ్ కేసు నమో చేయడం జరిగింది. దీంతో తిరుపతి పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ విజయ్, తల్లిని తీసుకొని దీనమ్మ చిల్డ్రన్ హోమ్‌కి చేరుకున్నారు. చైల్డ్ హెల్ఫేర్ కమిటీ అనుమతితో ఆ విద్యార్థిని తల్లికి అప్పగించారు. ఈ సందర్భంగా తల్లి అంజమ్మ మాట్లాడుతూ నా కుమారుని నాకు అప్పగించినందుకు చైల్డ్ హెల్ఫేర్ కమిటీ వారికి, రెండు రోజులు సాయి విద్యార్థికి ఆశ్రమం కల్పించినందుకు దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ గరికపాటి శంకర్రావుకు, రామకృష్ణారెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఐదుగురు జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - పెదకూరపాడు

జూదరుల నుంచి 6100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గిరిబాబు తెలిపారు. మండలంలోని 75 తాళ్లూరు గ్రామంలోని పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

మాదకద్రవ్యాల వినియోగంతో అన్నీ నష్టాలే

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని వసంతనగరంలోమాదకద్రవ్యాల వినియోగంపై పోలీసులు అవగాహన కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఫిరంగిపురం సీఐ శివరామకృష్ణ, ఎస్ఐ సురేష్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ శివరామకృష్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడటం వల్ల కలిగే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యలు మరియు సామాజిక నష్టాలను గురించి వివరించారు. మాదకద్రవ్యాలను ఉపయోగించడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఇందుకు శిక్షార్హత ఉంటుందని స్పష్టం చేశారు. యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారకుండా ఉండాలంటే స్నేహాలు, వాతావరణం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు మాదకద్రవ్యాల నివారణకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజల సహకారం ఉంటే మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించవచ్చని వారు పేర్కొన్నారు.

కౌలురైతు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

యువ కౌలు రైతు ముప్పల నాగార్జున చౌదరి మృతి చెందటం దురదృష్టకరమని, రైతుల తొందరపాటు చర్యలు తీసుకోకూడదని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. శనివారం కౌలు రైతు ముప్పల నాగార్జున చౌదరి కుటుంబాన్ని పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పరామర్శించారు. నాగార్జున చౌదరి తెలుగుదేశం పార్టీ గ్రామ తెలుగు యువత అధ్యక్షులుగా పార్టీ కోసం ఎంతగానో కష్టపడ్డారని, అప్పులు లేకుండా ఎవరు ఉండరని కానీ వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. కుటుంబాన్ని ఓదార్చారు ధైర్యంగా ఉండాలని కచ్చితంగా పార్టీ కుటుంబాన్ని ఆదుకుంటుంది అన్నారు. అధైర్య పడవద్దు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో గింజుపల్లి వెంకటేశ్వరావు, జి.శివరాం ప్రసాద్, అయినమంపూడి నాగేశ్వరావు, సుబ్బారావు, సుబ్బారెడ్డి, నాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో మహిళ మృతదేహం

ప్రజాశక్తి - రాజుపాలెం

మండలం పరిధిలోని చౌటపాపయపాలెం వ్యవసాయ పొలాల్లో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం కనబడింది. మృతురాలి వయస్సు సుమారు 45 నుండి 50 సంవత్సరాలు ఉండవచ్చు. ఆమె ఎవరన్నది ఇంకా గుర్తించ బడలేదు. మృతదేహాన్ని గుర్తించే ప్రయత్నాలు చేపట్టబడుతున్నా మని ఎస్ఐ కె.వేణుగోపాల్ తెలిపారు. ఈ మహిళ ఎవరు? ఎక్కడి వ్యక్తి? అనే విషయమై ఎవరైనా సమాచారం కలిగి ఉంటే, 9440796168, 9440796222 ఫోన్ నంబర్లకు సమాచారం తెలపాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని పొనుగుపాడు - మేరికపూడి గ్రామాల మధ్య శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. పెద్దకూరపాడుకు చెందిన గంగసాని శ్రీహరి రెడ్డి ఆతని భార్య రాధా ఇద్దరు ద్విచక్ర వాహనంపై గుంటూరు వెళుతుండగా కర్నూలు వెళ్లే సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ప్రమాదంలో బైకుపై ప్రయాణిస్తున్న రాధకు తీవ్ర గాయాలవడంతో ప్రైవేటు వాహనం ద్వారా వైద్యం కోసం నరసరావుపేట తరలించారు.

విద్యార్థులు పట్టుదల, అంకిత భావం కలిగి ఉండాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మాట్లాడుతున్న విజయకుమార్

దేశంలో అత్యున్నత స్థాయి ఉద్యోగమైన ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ వంటి సర్వీసులను సాధించాలంటే విద్యార్థినీ, విద్యార్థులు పట్టుదల, అంకితభావం కలిగి ఉండాలని రాష్ట్ర ఇన్‌కం టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ దోనేపూడి విజయకుమార్ తెలిపారు. సివిల్స్ సులభంగా సాధించడం ఎలా అన్న అంశంపై కెఎల్‌యులో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోనేపూడి విజయకుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు ఆంగ్ల దినపత్రిక పోటీ పరీక్షల మేగజైన్స్ చదవడం ఒక ఎత్తైతే, చదివిన దాంట్లో ప్రధాన విషయాన్ని క్లుప్తంగా రాసుకోవడం అత్యంత ప్రధానమన్నారు. ఇది విషయం గుర్తుండటానికి ఎంతగానో ఉపకరిస్తుంది. ఆశతో అనేక పుస్తకాలను చదవాలనే ఉత్సాహం తగ్గించుకుని, ఆ యా అంశాలలో కొన్ని ప్రామాణిక గ్రంథాలను ఎన్నుకుని వాటిని అనేకసార్లు అంకితభావంతో అధ్యయనం చేయడం ద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చు అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కె.ఎల్.యూనివర్సిటీ బి.ఏ. (ఐ.ఏ.ఎస్) విభాగ అధిపతి డాక్టర్ బి.శివనాగయ్య మాట్లాడుతూ సివిల్స్ బోధనను అనుభవం కలిగిన ప్రొఫెసర్లు, సివిల్ సర్వీసెస్ ట్రైనర్లతో ఒక క్రమబద్ధమైన ప్రణాళికతో కోర్సును రూపొందించామన్నారు. ప్రతివారం మాక్ టెస్టు లు నిర్వహించి, అందులో విద్యార్థులు సాధించిన ప్రగతిని నిరంతరం మదింపు చేసి వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులలో ఉత్సాహాన్ని, ఆసక్తిని కలుగజేస్తారన్నారు. బి.ఏ. విభాగ ఉప అధిపతి డాక్టర్ అనిల్ కుమార్, సహాయాచార్యులు డాక్టర్ ప్రజాపతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తృతీయ సంవత్సరం విద్యార్థి కుమారి లక్ష్మీ కార్యక్రమాన్ని నిర్వహించగా అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు ఐ.ఏ.ఎస్. గురించి విజయబాబుతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 644/2022
దుగ్గెంపూడి మురళీధరరెడ్డి వగైరాలు ...వాదులు
వర్సెస్
దుగ్గెంపూడి పిచ్చిరెడ్డి వగైరాలు .... ప్రతివాదులు
టు,
డి.2) నాలి చిరంజీవి, తండ్రి: ఆంజనేయులు,
పమిడిపాడు గ్రామం,
నూజెండ్ల మండలం, గుంటూరు జిల్లా.
పై నెంబరు దావాలో వాదులు దావా షెడ్యూలు ఆస్థులపై హక్కు కోరి మీపై పై కోర్టులో దావా దాఖలు చేసినందున సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనుటకు వాయిదా తేదీ: 25-08-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లాయరు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేనిచో మీ పరోక్షమునతీర్మానించబడునని తెలియజేయడమైనది.
// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 25-08-2025
మార్కాపురం
షేక్ షహనాజ్‌బేగం
అడ్వకేట్, మార్కాపురం.

దావా సమన్లు (Or. 5R, 1 & 5)
చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,
O.S.No. 120/2024
Between:
నన్నూరి రేష్మిశ్రీ, తండ్రి హనుమంతరావు,
డోర్ నెం.3-29-26, 3వ అంతస్తు,
SVL విస్టా, కృష్ణానగర్ ఏరియా,గుంటూరు ..వాది
V/s.
కొండెపు శ్రీనివాసరావు వగైరా ..ప్రతివాదులు
To:
D4) ఇనగంటి మణికేశ్వరం సుభాన్ బీ,
భర్త బడే సాహెబ్, డోర్ నెం.4-19-1/2,
విజయపురి కాలనీ, గుంటూరు టౌన్
పైనెంబర్ దావాని వాది అయిన నన్నూరి రేష్మిశ్రీ, గారు దావా షెడ్యూలు ఆస్తిలోనికి ప్రతివాదులు అక్రమంగా ప్రవేశించకుండా పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా కోర్టువారిని కోరుచూ దాఖలు చేసియున్నారు. ఇందు నిమిత్తమై 4వ ప్రతివాది అయిన నీకు ఏమయినా అభ్యంతరములు ఉన్న యెడల ది.18-09-2025 వ తేదిన ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయుటమైనది.
కోర్ట్ వారి ఆదేశాల ప్రకారము ప్రకటన జారి చేయువారు
బండారుపల్లి హేమంత్ కుమార్
అడ్వకేట్ & నోటరి (భారత ప్రభుత్వం)
చర్చి కాంపౌండ్, చీరాల - 523157

ప్రకటన
మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు, సత్తెనపల్లి
ఐ.ఎ. 1240 / 2024 ఇన్ ఓ.యస్. 307 / 2018
ఐ.ఎ. 1241 / 2024 ఇన్ ఓ.యస్. 307 / 2018
ఐ.ఎ. 1242 / 2024 ఇన్ ఓ.యస్.307 / 2018
బిట్వీన్:
గోళ్ళ లక్ష్మీ .....పిటీషనర్ / వాది
మరియు
గుర్రం వైదేవమ్మ మరియు 9మంది
.... రెస్పాండెంట్లు /ప్రతివాదులు
టు :
గండు గంగమ్మ భర్త ఏడుకొండలు, వయస్సు 47సం॥లు నివాసం వేల్పూరు గ్రామం, అచ్చంపేట మండలం, సత్తెనపల్లి పి.జె.సి.జె.సి. పల్నాడు జిల్లా.
పై నెంబరు దావాలోని ఐ.ఎ. 1240/2024 నెంబరుగల సెక్షన్ 5 లిమిటేషన్ యాక్టు పిటీషన్, మరియు ఐ. ఎ.నెం. 1241/2024 నెంబరుగల వారసత్వ పిటీషన్ ను మరియు ఐ.ఎ.నెం. 1242/2024 నెంబరుగల ఎబేట్మెంట్ పిటీషన్లు 9వ రెస్పాండెంటు-ప్రతివాది అనేక పర్యాయములు నోటీసు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పంపియున్ననూ ఉద్దేశ్యపూర్వకంగా ముట్టనందున శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా నోటీసు సర్వు అగుటకు గాను ది.13.08.2025వ తేదీకి వాయిదా వేసినారు. కనుక పై పిటీషన్లులో మీకు అక్షేపణలు ఉన్నయెడల పై వాయిదారోజు ఉదయం గం. 10.30 ని॥ లకు స్వయంగాను లేక మీ న్యాయవాది గారి ద్వారా గాని, పై కోర్టువారి యెదుట హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోవలసింది. లేనియెడల పై పిటీషన్లులో శ్రీ కోర్టు వారు 9వరెస్పాండెంటు ప్రతివాది అయిన నిన్ను పిలిచి ఎక్సపార్టీ చేసి పరోక్షముగా తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
నోట్:- శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా తేది:-13.08.2025
ఇ.ఎల్లారెడ్డి,
పిటీషనర్ తరపు న్యాయవాది.
సెల్ : 9885448956

గుంటూరు జైలు నుంచి తురక కిషోర్ విడుదల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాచర్ల మాజీ మునిసిపల్ చైర్‌పర్సన తురక కిషోర్ శుక్రవారం గుంటూరు జైలు నుంచి విడుదలయ్యారు. వివిధ కేసుల్లో నిందితుడుగా ఉన్న ఆయన 215 రోజుల పాటు జైల్లో ఉన్నారు. ఇటీవల ఒక కేసులో బెయిల్ రాగానే రెంటచింతల పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు పంపారు. అయితే మేజిస్ట్రేట్ కోర్టును, రెంటచింతల పోలీసులను హైకోర్టు తప్పుపట్టింది. హైకోర్టు బెయిల్ ఇవ్వగానే మరో కేసు పెట్టి జైలుకు పంపడంతో తీవ్ర వివాదస్పదం అయ్యింది. కిషోర్ పై మొత్తం 12 కేసులు విచారణలో ఉన్నాయి. వీటిల్లో 11 కేసులు హత్యాయత్నం, ఒక పీడీ యాక్ట్ ఉంది. కిషోర్‌ను రెంటచింతల పోలీసులు అరెస్ట్ చేయడం అక్రమమని తేల్చిన హైకోర్టు వెంటనే అతన్ని విడుదలకు ఆదేశాలు ఇచ్చింది.

నాగార్జున సాగర్ గేట్లు ఎత్తేందుకు మరోసారి రంగం సిద్ధం

589.10 అడుగుల వద్ద జలాశయం నీటిమట్టం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ జలాశయంకు మళ్లీ వరద ప్రవాహం పెరిగింది. శ్రీశైలం నుంచి 1,03,094 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండగా ఇందులో సాగర్‌కు 65,876 క్యూసెక్కుల నీరు వస్తోంది. సాగర్ జలాశయం నుంచి దిగువకు 44,141 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 589.10 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 309.3558 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగర్ నుంచి పులిచింతలకు 34,190 క్యూసెక్కుల నీరువస్తోంది. సాగర్‌కు మళ్లీ వరద పెరుగుతుండటంతో మరోసారి గేట్లు ఎత్తి నీటి విడుదలకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు.

చెన్నకేశవరావుకు సన్మానం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటికి 'విశ్వజనని సేవరత్న అవార్డు' వచ్చిన సందర్భంగా జర్నలిస్టులు, వాసవి క్లబ్ సభ్యులు చెన్నకేశవరావును శుక్రవారం సత్కరించారు. పలువురు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. ఆయన సేవా రంగాలలోనే కాకుండా పాత్రికేయులుగానూ ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు భవనాశి రవితేజ, జిల్లా నాయకులు చుండూరు సత్యనారాయణ, సెక్రెటరీ బత్తుల బ్రహ్మం, కోశాధికారి బచ్చు రాజ్‌కుమార్, నేరెళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చెన్నకేశవరావును సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

నీళ్ల చారు.. కారం కూర..!

- సంక్షేమ హాస్టల్ విద్యార్థుల దుస్థితి
- నెలల తరబడి ప్రభుత్వం బిల్లులు చెల్లించని ఫలితం
- మెనూ అమలుకూ వార్డెన్ల అవస్థ
- అప్పులు చేసి అన్నం పెడుతున్నామని ఆవేదన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కూరగాయలు, నూనెల ధరలు పెరగడం ఒకెత్తయితే బిల్లులు సైతం నెలల తరబడి రాకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ కష్టసాధ్యంగా మారింది. పిల్లలకు సైతం పోషకాహారం అందడం లేదు. ఐదారు నెలల పాటు బిల్లులు రాకుంటే పిల్లలకు భోజనం ఎలా పెట్టగలమనే ఆవేదన వార్డెన్ల నుండి వ్యక్తమవుతోంది. నియోజకవర్గంలోని నాదెండ్లలో ఒక ఎస్సీ హాస్టల్, గణపవరంలో ఎస్సీ, బీసీ హాస్టళ్లు, చిలకలూరిపేటలో ఎస్సీ, బీసీ హాస్టళ్లు, మురికిపూడిలో ఒకటి ఎస్సీ హాస్టల్ చొప్పున మొత్తం ఆరు హాస్టళ్లు ఉన్నాయి. 325 మంది విద్యార్థులు ఈ హాస్టళ్లలో ఉంటూ వేర్వేరు పాఠశాలల్లో చదువుతున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం పెట్టాలి. మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే చేస్తారు. పాఠశాల సెలవురోజు హాస్టల్లోనే ఏర్పాటు చేస్తారు. ఇందుకోసం 6-10 తరగతి వారైతే ఒక్కో విద్యార్థికి రూ.46.40 చొప్పున, 3, 4, 5 తరగతి విద్యార్థులకైతే రూ.32.20 చొప్పున ప్రభుత్వం ఇస్తుంది. ఒక హాస్టల్ నిర్వహణకు పిల్లల సంఖ్య ఆధారంగా నెలకు రూ.60 వేల నుండి

రూ.లక్షా 20 వేల వరకు ఖర్చవుతుంది. ప్రస్తుతం అమలవుతున్న మెనూ ఛార్జీలు 2021లో నిర్ణయించారు. అప్పటితో పోలిస్తే సరుకులు, కూరగాయల ధరలు గణనీయంగా పెరిగాయి. కేజీ కందిపప్పు రూ.115, గ్యాస్ సిలిండర్ రూ.925, పామాయిల్ రూ.70 నుండి రూ.122కు పెరిగింది. చింతపండు రూ.60/70 నుండి రూ.230కు, పెసలు రూ.89 నుండి రూ.150 వరకు చేరాయి. కారం, ఇతర సరుకుల ధరలూ పెరిగాయి. అయినా మెనూ ఛార్జీలు పెంచకపోగా ఉన్నవాటినీ నెలలతరబడి ఇవ్వకపోవడంతో విద్యార్థులకు అందించే భోజన నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. మెనూను కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. పిల్లలు తక్కువ అన్నం కూర తినేలా కారం ఎక్కువగా వేస్తున్నారని, చారు చాలా పల్చగా ఉంటోందని, అన్నం సైతం చాలినంత పెట్టడం లేదని పట్టణంలోని హాస్టల్‌లో విద్యార్థులు వాపోయారు. ఇదే కొనసాగితే విద్యార్థుల ఆరోగ్యమూ ప్రమాదంలో పడుతుంది.

మరోవైపు బిల్లులు రాకపోవడంతో తాము అప్పులు చేసి సరుకులు సమకూరుస్తున్నామని, అప్పులు కొండలా పెరిగిపోతున్నాయని వార్డెన్లు వాపోతున్నారు. హాస్టల్ ఖర్చుల కోసం బంగారాన్ని సైతం తనఖా పెట్టాల్సి వచ్చిందని కొందరు వార్డెన్లు చెబుతున్నారు. దీంతోపాటు కుక్‌లు, కమాటీలు పూర్తి స్థాయిలో లేరని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని, వాచ్‌మెన్‌లే పని భారాన్ని మోస్తున్నారని చెబుతున్నారు.

వాగ్దేవి డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా

వివరాలు వెల్లడిస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అనుబంధ సంస్థగా ఉన్న నరసరావుపేట పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలకు అటానమస్ (స్వయం ప్రతిపత్తి) హోదా దక్కినట్లు యాజమాన్యం తెలిపింది. దీనిద్వారా అనేక విషయాల్లో సొంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపింది. ఈ సందర్భంగా శుక్రవారం కలశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కళాశాల సెక్రటరీ-కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల స్థాపించిన దగ్గర నుండి తాము పాటించిన ఉన్నత బోధన ప్రమాణాలు, ఫలితాలే ప్రామాణికంగా 10 ఏళ్లకే జాతీయ స్థాయిలో నాక్ గ్రేడ్, 12 ఏళ్లకు అటానమస్ హోదా సాధించడం గర్వంగా ఉందన్నారు. అధునాతన భవనాలు డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ ల్యాబ్ అందుబాటులో ఉన్నాయన్నారు. అటానమస్ గుర్తింపు లభించడం ద్వారా సొంతంగా కోర్సులను ఏర్పాటు చేసుకోవచ్చని, ప్రశ్నా పత్రాలను తయారు చేసుకుని పరీక్షలను నిర్వహించుకుంటూ 20 శాతం ప్రత్యేక సిలబస్ రూపొందించుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. అటానమస్ హోదా లభించడం వెనుక అధ్యాపకుల కృషి చాలా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ విద్యార్థులు 90 శాతం మందికి పైగా బాహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు సాధించారని చెప్పారు. తాము నిర్వహిస్తున్న డిగ్రీ, పీజీ కోర్సులు అటానమస్ హోదా క్రిందకు వస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూధా సురేష్‌బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సుపరిపాలన అందరి బాధ్యత : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సుపరిపాలన, తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట పట్టణంలోని బాలయ్య నగర్, వెంగమాంబ నగర్, హరికృష్ణ నగర్‌లలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇది కేవలం లక్ష్యం మాత్రమే కాదని ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. స్థానిక ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తామని, పట్టణ అభివృద్ధిని వేగవంతం చేస్తామని చెప్పారు. ఈ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులపై స్థానికులు, నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగా సత్వర పరిష్కారానికి ఆయన అధికారులను ఆదేశించారు.

త్వరలో రెంటచింతల రోడ్డు విస్తరణ

ప్రజాశక్తి -రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతల ప్రజల ట్రాఫిక్ కష్టాలకు తెరపడనుంది. ఎన్.హెచ్ -167 ఏడీలో మాచర్ల-రెంటచింతల బైపాస్ రోడ్డను 13 కిలోమీటర్ల పొడవున అభివృద్ధి చేసేందుకు రూ.54 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. దానిలో భాగంగా రెంటచింతలలోనే గోలి వాగు ఇవతల నుంచి హెచ్‌పి గ్యాస్ చివరి వరకు జాతీయ రహదారితో కలిసే వరకు బైపాస్ రోడ్డుకు సమాంతరంగా 4.1 కిలోమీటర్ల వరకు విస్తరణ చేపడతారు. ఒక్కో కిలోమీటర్‌కు రూ.నాలుగు కోట్ల ఖర్చవుతుంది. ప్రస్తుతం రెంటచింతలలో ఏడు మీటర్ల తారు రోడ్డు ఉంది. దానికి ఇరువైపులా ఐదు మీటర్లు రోడ్డుతో పాటు, డ్రెయినేజీని ఏర్పాటు చేస్తారు.

బ్యాంక్ - పోలీస్ వ్యవస్థల మధ్య సమన్వయం

భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై బ్యాంకు అధికారులతో సమావేశంలో పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - నరసరావుపేట

బ్యాంకుల భద్రతపై బ్యాంక్ మేనేజర్లు, సెక్యూరిటీ అధికారులతో స్థానిక జిల్లా పోలీస్‌కార్యాలయంలో పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. సీసీటీవీ కెమెరాల వినియోగం, సెక్యూరిటీ గార్డ్స్ పనితీరు, అలారం సిస్టమ్స్ డబల్ లాక్ విధానం వంటి సాంకేతిక భద్రత చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలపై చర్చించి పలు సూచనలు చేశారు. బ్యాంకు ప్రాంగణంలో రాత్రి పూట లైటింగ్ సౌకర్యం, సెక్యూరిటీ గార్డుల పహారా విధులు, నగదు రవాణా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసు కంట్రోల్

రూమ్‌కు సమాచారం అందించాలని, బ్యాంకు సిబ్బందికి, పోలీసులకు మధ్య నిరంతరం సమన్వయం కొనసాగాలని అన్నారు. జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ కాల్స్, ఫేక్ వెబ్‌సైట్ల ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకు ఖాతాదారుల డేటా భద్రత, ఒటిపి పాస్‌వర్డ్ రహస్యత, అనుమానాస్పద లావాదేవీలను వెంటనే గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంపై చర్చించారు. సైబర్ నేరాలకు సంబంధించి ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ 1930 గురించి సోషల్ మీడియా అవగాహన ప్రచారాలపై నిర్ణయాలు తీసుకున్నారు. బ్యాంకు ప్రతినిధులు తమ సమస్యలు, భద్రతా అవసరాలను ప్రస్తావించగా పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ జెవి.సంతోష్, ఎల్‌డిఎం కె.రాంప్రసాద్, వివిధ బ్యాంక్ మేనేజర్లు, సెక్యూరిటీ అధికారులు, ఎస్‌బి-2 సిఐ పి.శరత్‌బాబు, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏకపక్షంగా లక్షల ఓట్లు రద్దు చేయడం దారుణం

బిజెపి, ఈసీ కుమ్మక్కు : సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

ప్రజాశక్తి- తాడేపల్లి

కేంద్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ కూడబలుక్కుని, దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఓటర్లను తొలగించడానికి పూనుకున్నారని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ తీవ్ర విమర్శ చేశారు. శుక్రవారం రాజధాని ముఖద్వారమైన ఉండవల్లి సెంటర్ మరియు తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్ సెంటర్లో ఓటర్ల తొలగింపుకు నిరసనగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన కార్యక్రమంలో నేతాజీ మాట్లాడుతూ తమకు వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించడానికి బీహార్ నుండి ప్రజాస్వామికంగా ఓటర్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కును కాలరాయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి పరిపాలనలో రాజ్యాంగ వ్యవస్థలు మొత్తం నిర్వీర్యం అయ్యాయన్నారు. బీహార్లో మొదలైన ఓట్ల తొలగింపు బెంగాల్ తో పాటు దేశంలోని మిగతా రాష్ట్రాల్లో కూడా అమలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యలపై న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని కోరారు. ఓటర్ గుర్తింపునకు ఆధార్ సరిపోతుందని సుప్రీంకోర్టు చెప్పినా ప్రభుత్వం మొండిగా ముందుకు పోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి విగాతంగా తయారైన ఈ చర్యలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, నాయకులు జె నవీన్ ప్రకాష్, సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ కోర్టులను ప్రభావితం చేస్తూ ఎన్డీఏ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ బిజెపి కి అనుకూలంగా కొంతమంది అధికారులు పనిచేయటం పట్ల ముందుల వ్యక్తం చేశారు. బిజెపిలో పనిచేసిన వారిని న్యాయమూర్తులుగా నియమించడం సిగ్గు చేటు అన్నారు. కార్యక్రమంలో నాయకులు జి సుబ్బారెడ్డి, వల్లభాపురం వెంకటేశ్వరరావు, టి బక్కి రెడ్డి, ఈమని రామారావు, ఎస్.కె పేరు సాహెబ్, డి విజయబాబు, డివి భాస్కర్ రెడ్డి, బి రామారావు, కె మేరీ, ఎస్ ఇమ్మానియేల్ రాజు, ఎస్ వెంకట్ నారాయణ, ఆర్ వి రాఘవయ్య, యు పార్థసారథి, ఎన్ దుర్గారావు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి

ఓట్లు సవరణల పేరుతో ఏకపక్షంగా 67 లక్షల ఓట్లను బీహార్లో రద్దు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు జెవి రాఘవులు అన్నారు. శుక్రవారం మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వి వి జవహర్లాల్ అధ్యక్ష వహించారు. చంగయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని అన్నారు. ఓటరుగా నమోదు అవ్వడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డుల వంటివి ప్రామాణికంగా తీసుకుంటారని అన్నారు. అందుకు భిన్నంగా ఎన్నికల కమిషన్ ఇక్కడ ప్రత్యేక సమగ్ర సవరణల పేరుతో ఇక్కడే జన్మించాను అని రుజువు చేసే పత్రాలను సమర్పించ మనడంతో నిరుపేదలు కూలీలు, వలస కార్మికులు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ దేశంలో పుట్టినట్లు నిరూపించుకునే బంధనాలు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అడ్డగోలుగా నిబంధనలను తీసుకు వస్తున్నారని విమర్శించారు. సిపిఎం అలాంటి వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, పట్టణ నాయకులు ఎం చంద్రారావు, టి శ్రీనివాసరావు, కెవిపిఎస్ నాయకులు బి స్వామినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

బీజేపీ దాని మిత్రపక్షాల ప్రయోజనాలు కోసం ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు తొలగింపు కార్యక్రమం చేపడుతున్న ఎలక్షన్ కమిషన్ చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం. రవి ఆందోళన వ్యక్తం చేశారు. నిడమర్రు రావిచెట్టు సెంటర్ లో సిపిఎం ఆధ్వర్యం లో ఎలక్షన్ కమిషన్ నిర్ణయం వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు భాగ్యరాజ్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమం లో ఎం. రవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు పునాది లాంటిది అలాంటి పునాదులను ధ్వంసం చేసే కార్యక్రమం నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. నిరసన కార్యక్రమం లో సిపిఎం నాయకులు గైరుబోయిన నాగేశ్వరరావు, జొన్నకూటి నవీన్ ప్రకాష్, కట్టేపోగు నానయ్య, కుంపటి వీరయ్య, మంచికలపూడి రాజముని, మంచికలపూడి కోటేశ్వరరావు, పులి చిన్న, కట్టేపోగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి సెంటర్లో నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న వై నేతాజీ

మంగళగిరిలో ప్లకార్డులతో నిరసన

నిడమర్రులో

పెదనందిపాడులో

ప్రజాశక్తి - పెందినందిపాడు : పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్ లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ఓటు హక్కుని కాలరాయడం దుర్మార్గమని అన్నారు. వెంటనే ఎస్ ఐ ఆర్ ను విరమించుకోవాలని, ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు, ముద్దన వెంకటేశ్వర్లు ,నల్లమోతు రాజేంద్ర, ఫణిదపు భువనేశ్వరి, మర్రి లక్ష్మిజంపని రామారావు, షేక్ షమీ పటాన్ సలీం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

హరిత విప్లవ ఆద్యుడు స్వామినాథన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - పెదనందిపాడు

వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవ ఆద్యుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ రైతులకు చేసిన సేవ మరువలేనివని రైతు సంఘం మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం పెదనందిపాడు లోని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో స్వామినాథన్ శతజయంతి సభ రైతు సంఘం మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. స్వామి నాథన్ చిత్రపటానికి రైతు సంఘం నాయకులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ దేశ ఆహార భద్రతకు కీలకమైన వ్యవసాయరంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరిని అన్నారు. స్వామినాథన్ హరిత విప్లవ పితామహుడు అని కొనియాడారు ఆయన దేశ వ్యవసాయానికి, ఆహార భద్రతకు కుటుంబ వ్యవసాయం కీలకమని చెప్పారని అన్నారు. జాతీయ రైతు కమిషన్ చైర్మెన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదిక చాలా విలువైనదని అన్నారు. రైతు వ్యవసాయ ఉద్యమాలలో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. కిసాన్ సంయుక్త మోర్చా ప్రభుత్వ మెడలు ఉంచడానికి ఆయుధంగా పనిచేసే చేసిన సిఫార్సులను ఇచ్చారని తెలిపారు. స్వామినాథన్‌కు అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్‌తో సత్కరించాయని తెలిపారు. అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కారాలు ఇచ్చారన్నారు. ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి ప్రపంచ ఆహార పురస్కారం పొందారన్నారు. ఆయనకు అనేక పద్మ అవార్డులు లభించాయని తెలిపారు. మరణానంతరం కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చి సత్కరించిందని తెలిపారు. అలాంటి వ్యక్తిని స్మరించుకోవడం గొప్ప విషయంగా భావించాలని తెలిపారు. వారి ఆశయ సాధన కోసం పనిచేయాలని తెలిపారు . ఈ సభలో షేక్ షమ్మీ మర్రి లక్ష్మి, దేవరకొండ శ్రీనివాసరావు, ఫణిదపు భువనేశ్వరి , నల్లమోతు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గుంటూరు

శ్యామలానగర్ సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ సాయినగర్, శ్యామలానగర్, స్థంబాలగరువులో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిఈఈ గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే 33 కెవి ఆర్టీసి ఫీడర్‌లో మరమ్మతుల కోసం నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ యానాది కాలనీ, దుర్గానగర్, ముగ్దుంనగర్, గొలుసు కొండల రావు నగర్, సత్యనారాయణస్వామి టెంపుల్, యాదవుల బజార్, బాలాజీనగర్, కొండయ్య కాలనీ, ఎల్‌బి నగర్, వినోబా నగర్, మారుతీనగర్, జాకీవిశ్వ నగర్, క్రిస్టియన్‌పేట, శివాల యం టెంపుల్, బిఆర్ స్టేడియం ప్రాంతంలో సరఫరాకు అంతరాయం ఉంటుందని డిఇఇ పిహెచ్.ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

కిట్స్ అందచేస్తున్న తులసిరామచంద్రప్రభు

కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు తులసి సీడ్స్ చేయూత

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అరండల్‌పేటలోని యోగి భవన్‌లో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిక్‌బాక్సింగ్ క్రీడాకారులకు తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్రప్రభు, తన మనువడు ఆదిత్య చంద్రతో కలిసి కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు రూ.70వేల విలువైన క్రీడా పరికరాలు అందజేశారు. ఆగస్ట్ 10న విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్ర కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఈక్రీడా పరికరాలు బాగా ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. రాష్ట్ర స్థాయిలో బాగా రాణించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏషియన్ కిక్ బాక్సింగ్ స్పోర్ట్స్ క్లబ్ గుంటూరు కోచ్, అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ రిఫరీ చెన్న పవన్‌కుమార్, కార్యక్రమంలో తిరుమలశెట్టి రమేష్, ఏషియన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ యాసం కోటి నాగబాబు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

అరండల్‌పేటలో పర్యటించిన కమిషనర్

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారుల్ని ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ అరండల్ పేట, వసంతరాయపురం, మల్లికార్జునపేట, శ్రీనగర్, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో అభివద్ధి, పారిశుధ్య పనులను, డ్రైన్ ఆక్రమణలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. రోడ్లకు ప్యాచ్‌వర్క్‌లు చేపట్టాలని, ప్రతిరోజూ నీటి సరఫరా సమయంలో ఎమినిటీ కార్యదర్శులు శాంపిల్స్ తీసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అమ రావతి రోడ్‌లో ఆక్రమణలను గమనించి వాటిని తొలగించాలని ఆదేశించారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్లపై పారుతున్న మురుగునీరు

పలు ఇబ్బందులకు గురవుతున్న పాదచారులు

నరసరావుపేట అరండల్ పేటలో రోడ్లపై పారుతున్న మురుగు నీరు

ప్రజాశక్తి- నరసరావుపేట
గత కొన్ని రోజుల క్రితం వరకు పారిశుద్ధ కార్మికులు తమ కోర్కెల డిమాండ్ల కోసం కొన్ని రోజులుగా సమ్మె చేసిన కారణంగా పట్టణంలో మురికి పేరుకుపోయి ప్రధాన రహదారులు, వీధులు చెత్తా-చెదారంతో నిండిపోయి డంపు యార్డులను తలపించాయి. తాత్కాలికంగా సమ్మె విరమించి కార్మికులు విధుల్లో చేరిన సంతోషం పట్టణ ప్రజలకు ఎక్కువకాలం నిలవలేదు మరలా ఎప్పటి మాదిరిగానే పట్టణ వీధులు చెత్తా-చెదారం, మురికి నీటితో దర్శనమిస్తున్నాయి. స్థానిక అరండల్ పేట వీధులలో మురికి నీరు పారుతుంది. వాహనాల రాకపోకల వలన మురికి నీరు పాదచారులపై చింది పలు ఇబ్బందులు గురవుతున్నారు. పురపాలక సిబ్బంది సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రోగులను అడిగి తెలుసుకుంటున్న ఐటిడిఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో

ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించిన శ్రీశైలం ఐటిడిఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో

ప్రజాశక్తి - మాచర్ల రూరల్
మండల పరిధిలోని కంభంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మాచర్ల కమ్యూనిటీ హాస్పటల్‌ను శ్రీశైలం ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ టి.రవి శుక్రవారం సందర్శించారు. కంభంపాడు పిహెచ్‌లో అన్ని రికార్డులను పరిశీలించారు. మాచర్ల సిహెచ్‌సీకి కొత్తగా కొనుగోలు చేసిన సర్జికల్ పరికరాలను, ల్యాబ్ టెస్టులను పరిశీలించారు. ఆసుపత్రిలో చేయియున్న రోగులను ఆసుపత్రుల్లో సేవను ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.ఆ పక్కనే ఉన్న వార్డును, ఫార్మసీని, మలేరియా సబ్‌యూనిట్‌ని పరిశీలించి, అక్కడ జరుగుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రోగుల చేస్తున్న టెస్టులు, అందిస్తున్న సేవలు గురించి సూపర్నెంట్ డాక్టర్ కె.పి.చారిని అడిగి తెలుసుకుని, కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కంభంపాడు పిహెచ్‌సి డాక్టర్ కె.పద్మావతి, సబ్‌యూనిట్ ఆఫీసర్ డి. లక్ష్మయ్య, సూపర్‌వైజర్ టి.నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు డి. మరళీధర్, కె.నామమనాయక్, మి. వాగ్యానాయక్, స్టాఫ్ నర్సు మరియరాణి, ల్యాబ్ టెక్నీషియన్ కరిముల్లా, ఫార్మశిస్టు అరుణబాయి తదితరులున్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నాయిబ్రాహ్మణుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్
నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎంతో కఅషి చేస్తుందని శుక్రవారం నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. వారు మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో నాయీబ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన సీఎం చంద్రబాబు ఉచిత విద్యుత్‌ను 200 యూనిట్ల వరకూ అందిస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు నాయీబ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్ ను 150 నుంచి 200 యూనిట్లకు పెంచుతూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదించడంపై, నాయిబ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్భాకుల ప్రసాదరావు, మాచర్ల హనుమంత రావు, కొర్రపాటి సుబ్బారావు, నందికొండ నారాయణ, మాచర్ల రాముడు, పూరపాటి శ్రీనివాసరావు, గుంటుపల్లి నరసింహారావు, కె.సాయి, పి.చరణ్, యు.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టణంలో విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి - మాచర్ల
పట్టణంలోని 33/11కెవి సబ్ స్టేషన్, 11 కెవి లైన్లు నిర్వహణ పనులు నిమిత్తం శనివారం పట్టణంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పట్టణ విద్యుత్ శాఖ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. పట్టణంలో ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరింది.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న పట్టణ ఎస్ఐ వెంకట్రావు

ప్రజాశక్తి - మాచర్ల
మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని మాచర్ల పట్టణ ఎస్సై ఎం.వెంకట్రావు వాహనదారులను హెచ్చరించారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్లో వాహనదారులకు ఎస్ఐ వెంకట్రావు స్టేషన్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్, నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. డ్రైవింగ్ లైసెన్సు, వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. ఎస్ఐ వెంట స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్న ఎన్నికల సంఘం

మాట్లాడుతున్న డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల
బీజేపీకి అనుకూలంగా ఎన్నికల సంఘం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ రూపొందించిన ఓటర్ల జాబితాలో ఉన్న దొంగ ఓటర్లు, అసలైన ఓటర్ల తొలగింపు, తప్పుడు ఓటర్ల జాబితా బీజేపీకి ఏ విధంగా అనుకూలంగా మారుతుందో కాంగ్రెస్ పార్ట జాతీయ నాయకులు రాహుల్ గాంధి సాక్ష్యాలతో సహా నిరూపించారన్నారు. ఎన్నికల ప్రక్రియపై అనుమానంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గత ఎన్నికలకు సంబంధించి సీసీ కెమెరా పుటేజ్ అడిగితే గంటల వ్యవధిలోనే 50 ఏళ్లుగా ఉన్న నిబంధనలను ఎన్నికల కమిషన్ మార్చి పుటేజ్ ఇవ్వక పోవటం అనుమానాలను మరింత పెంచుతున్నా యన్నారు. కాంగ్రెస్ పార్టీ లోతుగా పరిశోధించి గత ఎన్నికల్లో చోటుచేసుకొన్న అక్రమాలను వెలుగులోకి తెచ్చిందన్నారు. ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగానికి లోబడి పనిచేయాలన్నారు. లేని పక్షంలో ఎన్నికల కమిషన్ మెడలు వంచి కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుందని రామచంద్రారెడ్డి విమర్శించారు.

గిరిజన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట
గిరిజన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిరిజన సంఘాల అధ్యక్షులు బి.శ్రీను నాయక్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచంలో అందరికంటే దోపిడీకి గురవుతున్నది గిరిజన ప్రజలేనని, విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక, సమా నతలు, అమాయకత్వం సామాజిక స్పృహ లేకపోవడంతో గిరిజన ప్రజలు వెనుకబడి ఉన్నారన్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్న గిరిజన ప్రజల తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల హక్కుల కోసం ఆనాడు చేసిన నాయకుల పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వాలు 1993వ సంవత్సరం ఆగస్టు 9వ తేదీన గిరిజన దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం సాయం త్రం 5 గంటలకు గిరిజన దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, గిరి జన విద్యార్థులు, ఉపాధ్యాయుల మేధావులు,నాయకులు పెద్ద సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-ఈపూరు
మండలంలోని ఎ ముప్పాళ్ళ, ఈపూరు, కొచ్చర్ల, ఊడిజర్ల విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు ఏఈ ఎస్.గాంధీబాబు శుక్రవారం తెలిపారు. వ్యవసాయ అవసరాల కోసం అర్ధరాత్రి ఒంటి గంట నుండి ఉదయం 8 గంటల వరకు అనంతరం మధ్యాహ్నం మూడు గంటల తర్వాత విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉచిత ప్రయాణం సరే... ఊళ్లోకి బస్సు వస్తేనేగా..?

ప్రజాశక్తి - ప్రత్తిపాడు
కూటమి ఎన్నికల హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ఏడాది తర్వాత ఈ నెల ఆగస్టు 15 నుండి ఫ్రీ బస్సు అమలు చేయనున్నది. కానీ ప్రత్తిపాడు నియోజకవర్గంలో మాత్రం ఉచిత ప్రయాణానికి అవకాశం ఉన్నా ఊరికి బస్సు వస్తేనేగా.. తమకు అవకాశం ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని పాత మల్లయపాలెం, గొట్టిపాడు, చిన్న కొండ్రుపాడు యనమదల గ్రామాలకు గతంలో పల్లె వెలుగు బస్సు ఉండేది. ఆ తర్వాత బస్సులు రద్దు చేశారు. అప్పటి నుంచి ఆయా గ్రామాల ప్రయాణికులు ఆటోలు, ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేస్తున్నారు. ఇప్పుడు ఫ్రీ బస్సు అది కూడా జిల్లాకే పరిమితం అంటే ఈ గ్రామాలలో బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆయా ప్రాంతాల మహిళలు అర్హత ఉన్న బస్సు సౌకర్యం లేకపోవడంతో స్త్రీ శక్తి పథకం కోల్పోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వట్టిచెరుకూరు మండలంలో గతంలో వింజనంపాడు, చమ్మల్లమూడి, కాట్రపాడు, సౌపాడు, పల్లపాడుతో ముగుస్తుంది. రెండు బస్సులు ఇప్పుడు తిరుగుతున్నాయి. చింతపల్లిపాడు, గారిపాడు, యామర్తి, పల్లపాడు ఒక బస్సు, కొర్నెపాడుకు బస్సు ఉంది, వట్టి చెరుకూరు మండల కేంద్రంకి పొన్నూరు డిపో నుండి రెండు బస్సులు ప్రస్తుతం తిరుగుతున్నాయి. ఈ రెండు బస్సులు కూడా సమయ పాలన వలన ఉదయం వచ్చే ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగాలు చేసే వారు బస్సులు సమయపాలన వలన లేట్ అవడం ఒకే బస్సు కావడం చేత ఫుల్ అవడం చేత ఆటోలకి పరిమితం అవుతున్నారు. ఉద్యోగులు ఏదైనా వట్టిచెరుకూరు మండలంకి రావాలంటే సరైన వాహన సదుపాయం లేక ఇక్కట్లు పడుతున్నారు. స్త్రీ శక్తిలో భాగంగా బస్సులు కేటాయించక పోతే మహిళలకు మరింత ఇబ్బంది గురి అవుతారని మహిళలు తెలుపుతున్నారు.

బస్టాండ్ పరిసరాలలో నిలిచిన నీరు

దుర్గంధం వెదజల్లుతున్న ప్రత్తిపాడు బస్టాండ్

ఇదిలా ఉంటే ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో ఉన్న బస్టాండ్ దుర్గంధంతో పాటు దుర్వాసన వెదజల్లుతోంది. బస్టాండ్ ఆవరణలో ఉండే వివిధ షాపుల వారు అక్కడే మూత్రవిసర్జన చేస్తుంటారు. వర్షం వస్తే బస్టాండ్ ప్రాంగణం మొత్తం నీరు నిలిచి వాహనాలు కాదు కదా నడవడానికి కూడా వీలు లేకుండా ఉంటోంది. ఇప్పుడు స్త్రీ శక్తి కనుక మొదలు పెడితే బస్టాండ్‌లో బస్సులు ఆపాలని అధికారులు తెలుపుతున్నారు. ఒక వేళ అదే జరిగితే బస్టాండ్ అంత దుర్గంధం బారిన ప్రజలు రోగాలు కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ అసౌకర్యాల మధ్య స్త్రీ శక్తి ఏ విధంగా మహిళలు వినియోగిస్తారు వేచి చూడాలి.

ఎం బుక్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఎం బుక్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు ఎస్.ఎస్. చెంగయ్య, వి.వి.జవహర్‌లాల్ డిమాండ్ చేశారు.. కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఎం బుక్ కార్మికులకు 15 వేల రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మంగళగిరి కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన కార్యక్రమం శుక్రవారం నాటికి ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా గేటు ఎదుట నిరసన తెలియజేసి, ఎం బుక్ కార్మికులకు 15000

కార్పొరేషన్ కార్యాలయం గేటు ఎదుట నిరసన తెలియజేస్తున్న ఎం బుక్ కార్మికులు, సిఐటియు నాయకులు

చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల శ్రమ దోపిడీని దోచుకోవడం సబబు కాదని హెచ్చరించారు. వెంటనే వారికి అనుకున్న వేతనం 15000 రూపాయలు చెల్లించాలని అన్నారు. స్పందించకపోతే కార్పొరేషన్ పరిధిలోని కార్మికులందర్నీ సమీకరించి సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం. బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, వివిధ సంఘాల నాయకులు ఎం.చంద్ర, టి.శ్రీనివాసరావు, బి.స్వామినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

ఎరువులకు కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టరీత్యా చర్యలు : ఎడిఎ మోహన్ రావు

ప్రజాశక్తి - కొల్లిపర

ఎరువులకు కృత్రిమ కొరత సృష్టిస్టే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎడిఎ మోహన్‌రావు హెచ్చరించారు. మండలంలోని ఎరువులు, పురుగు మందులు షాపులను శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు బిల్లు పుస్తకాలను, స్టాక్‌ను తనిఖీ చేశారు. కొల్లిపర మండలంలోని డీలర్లందరూ తమ యొక్క స్టాకు తగ్గట్టు బిల్లులను అన్నిటిని మెయింటైన్ చేయాలని తెలియజేశారు. ఎరువుల దుకాణదారులు ఎవరైనా సరే ప్రభుత్వ రేటు కంటే ఎక్కువ ధరకు అమ్మకాలు చేసినట్లయితే వారిపైన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుంటూరు, తెనాలి ఎంఏఓ కె.సుధీర్ బాబు అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యుత్ ఉప కేంద్రాలతో పాటు 11 కెవి లైన్లు మరమ్మతుల కారణంగా నేడు తెనాలి పట్టణ అలాగే రూరల్ ప్రాంత పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆపరేషన్స్ సబ్ డివిజన్ తెనాలి పట్టణ డిఈ బోరుగడ్డ అశోక్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

తుళ్లూరు మండలంలో..

ప్రజాశక్తి - తుళ్లూరు

విద్యుత్ సబ్ స్టేషన్, 33/11 కెవి ఫీడర్స్ మెయింటెనెన్స్ ఉన్నందున రాయపూడి, దొండపాడు, అనంతవరం సబ్ స్టేషన్ పరిధిలోగల అన్ని గ్రామాలలో శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎఇ ఎన్ చిలకరాజు చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నేతన్నలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - మంగళగిరి

ఎన్నికల ప్రచారంలో నేతన్నలకు ఇచ్చిన హామీలను శరవేగంగా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచే రాష్ట్ర

మాట్లాడుతున్న రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య

చేనేత రంగానికి నూతన దిశ చూపేందుకు నిరంతరం కృషి చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం పాలైన నేతన్నల జీవితాల్లో ఇప్పుడు వెలుగులు విరజిమ్ముతున్నాయని నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన టెక్స్‌టైల్స్ పాలసీ, ఎంఎస్ఎంఈ పార్కుల్లో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు, హ్యాండ్లూమ్ మ్యూజియం ఉచిత విద్యుత్ పథకం, త్రిఫ్ట్ నిధుల పునరుద్ధరణకు గ్రీన్ ఇచ్చారని తెలిపారు.

కిల్కారి కాల్ సర్వీస్‌పై గర్భిణులు, బాలింతలకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - తాడికొండ

మండలంలోని మోతడక సబ్‌సెంటర్‌ని కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ బి.రాజు శుక్రవారం సందర్శించి కిల్కారి కాల్ సర్వీస్ గురించి గర్భిణులు, బాలింతలను కలిసి ఉపయోగాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాంను గర్భిణులు, బాలింతలు కోసం ప్రవేశం పెట్టారని, మాతా శిశు మరణాలు తగ్గించాలనే ఉదేశంతో కిల్కారి కాల్‌ని ప్రవేశపెట్టినల్లు తెలిపారు. కిల్కారి కాల్ ద్వారా తల్లీ, బిడల ఆరోగ్య సమాచారం తెలుస్తుందని, ఈ కాల్స్ గర్భిణీ 4వ నెల నుండి బిడ్డ పుట్టిన మొదటి సంవత్సరం వరకు వస్తాయిన్నారు. ఈ సేవలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఎస్ శివ కుమారి, ఏఎన్ఎం ఆశలు పాల్గొన్నారు.

ఇరుకు దారిలో బాజీ బాబా దర్గా దర్శనం

ప్రజాశక్తి - పెదకాకాని

ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పెదకాకాని మండలంలో శ్రీ హజరత్ సయ్యద్ బాజీ షాహిద్ అవులియా దర్గా సుమారు ఐదు శతాబ్దాల చరిత్ర కలిగింది.ఈ దర్గాను రాష్ట్రవ్యాప్తంగా కుల, మతాలకు అతీతంగా వచ్చి ప్రార్ధనలు చేస్తుంటారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మరియు రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి మహమ్మద్ అలీ దర్గాను, దర్గా పరిసరాలను సందర్శించి అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే దర్గాలో ఉన్న కొందరు వ్యాపారులు తమ స్థలాలను అతిక్రమించి ముందుకు రావడంతో బాబా వారి దర్శనానికి వచ్చే

బాబా దర్శనం కోసం వస్తున్న భక్తులు

భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏమిటి అని ప్రశ్నించగా వారిపైనే ఎదురుదాడికి దిగుతున్నారు. అధికారులు స్పందించి విక్రయాలు చేసుకునే వారికి తగిన ఆదేశాలు ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు.

నిర్మల ఫార్మసీలో ముగిసిన జాతీయ స్థాయి సదస్సు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో, **DBT-CTEP** సహకారంతో ఏర్పాటు చేసిన భవిష్యత్ బయోసమాచార శాస్త్రం - కృత్రిమ మేధ సాధనాల సమన్వయం ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధి ధోరణులు అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగిన జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ సదస్సులో దేశంలోని 68 కళాశాలల నుండి 670 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రారంభ వేడుకలో విద్యార్థుల స్వాగత గీతాలు, నృత్యాలతో పాటు దీప ప్రజ్వలనం నిర్వహించబడింది. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.పాముల రెడ్డి స్వాగతం పలికారు. సెక్రటరీ, కరస్పాండెంట్ రెవ.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న సిబ్బంది, అతిధులను సన్మానిస్తున్న సిస్టర్‌లు

సిస్టర్ జి. నిర్మల జ్యోతి, డైరెక్టర్ రెవ. సిస్టర్ డాక్టర్ యు. శౌరీలు, గౌరవ అతిథి డా. జి. ప్రశాంతి, ముఖ్య అతిథి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం పాల్గొని మాట్లాడారు. డాక్టర్ జి. స్వప్న సదస్సు ఉద్దేశ్యాన్ని వివరించారు. సదస్సు సావనీర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య వక్తలలో ప్రొఫెసర్ డాక్టర్ ఎం. రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ జానకి రామయ్య మేకల, డాక్టర్ కె. నరసింహ రాజు, ప్రొఫెసర్ పెరుగు శ్యామ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి బోనం తదితరులు, బయోఇన్ఫర్మేటిక్స్, డ్రగ్ డిస్కవరీలో జరుగుతున్న తాజా అభివృద్ధులు, భవిష్యత్తు అవకాశాలపై విద్యార్థులకు ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థులు పోస్టర్, ఒరల్ ప్రెజెంటేషన్లలో తమ ప్రతిభను ప్రదర్శించగా, సెంట్రల్ ఇన్స్ట్రుమెంటేషన్ ల్యాబ్లో వర్క్షాప్ మరియు ఫార్మకాలజీ సాఫ్ట్‌వేర్‌పై ప్రాక్టికల్ శిక్షణ కూడా నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో డాక్టర్ ఎస్. విద్యాధర, సయ్యద్ మున్నీర్ ముఖ్య అతిథులుగా బహుమతులు ప్రదానం చేశారు. చివరగా సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ గీతంతో సదస్సు ముగిసింది. ఈ సదస్సు విద్యార్థుల శాస్త్రీయ అవగాహన, పరిశోధనల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, దేశం నలుమూలలనుంచి వచ్చిన మేధావులకు ఒక వేదిక గా నిలిచింది.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

248వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 248వ రోజుకు చేరుకున్నాయి. సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు,నారదాసు సుబ్బారావు ప్రారంభించారు. దీక్షలలో జి.కొండయ్య, కె.హగ్గయ్య, ఉప్పు కాసమ్మ, సిహెచ్.పిచ్చయ్య, వేము రిబ్కాలు కూర్చున్నారు. డిసెంబర్ నాయకులు మాట్లాడుతూ అటు యాజమాన్యానికి ఇటు కార్మికులకు మధ్య ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వై.సాంబశివరావు, ఎం.గురవయ్య, ఎం.ఆశీర్వాదం, షైక్ ఇస్మాయిల్, డి.నాగ మల్లీశ్వరి, ఈశరమ్మా, ఎం.శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు

రేపు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి- తాడేపల్లి

మంగళగిరి- తాడేపల్లి బాలోత్సవం, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి, అమరావతి ఐకాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్‌లోని అమరావతి ఐకాన్లు ఆదివారం చిత్రలేఖనం పోటీలు, బహుమతి ప్రధానోత్సవ నిర్వహిస్తున్నట్లు ఎంటిఎంసి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి గాదె సుబ్బారెడ్డి తెలిపారు. 400 మందికి పైగా బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగే బహుమతి ప్రధానోత్సవ సభలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు చెట్టి రామకృష్ణ, బాలోత్సవం ఉపాధ్యక్షులు జి.ఎస్.ఆర్ మోహన్ రావు, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కార్యదర్శి జెట్టి శ్రావణి, అమరావతి ఐకాన్ వైస్ ప్రెసిడెంట్ అలహరిశివ సతీష్ కుమార్, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఫౌండేషన్ చైర్మన్ గోపు నాగ రాజేష్, రోటరీ క్లబ్ తాడేపల్లి ట్రైనర్ చంద్ర ఓబుల రెడ్డి పాల్గొంటారని చెప్పారు. పోటీల్లో విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు.

ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని మల్లేశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు దేవస్థాన ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులు అవ్వడానికి 20 రోజుల్లో దేవస్థాన కార్యాలయంలో అప్లికేషన్ పత్రాన్ని ఉచితంగా పొంది సమర్పించాలని కోరారు. ఈరోజు భ్రమరాంబ అమ్మవారు శ్రావణ శుక్రవారం సందర్భంగా నెమలి పించములతో ప్రత్యేక అలంకరణ చేశారని, దేవస్థానంలో సామూహిక వరలక్ష్మి వ్రతంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని లీలా కుమార్ తెలియజేశారు.

ఎన్‌టిఆర్ స్టేడియం ఎన్నికలు నిలుపుదల

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌టిఆర్ మున్సిపల్ క్రీడాప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలను పరిపాలనా కారణాల దష్ట్యా నిలుపుదల చేసినట్లు పాలకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. క్రీడాప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ ఎక్స్ అఫీషియో చైర్మన్, నగర మేయర్ ఆదేశాల మేరకు ఈనెల 18న జరగాల్సిన ఎన్నికలను నిలుపుదల చేశామని, మళ్లీ ఎప్పుడు నిర్వహించేదీ తర్వాత వెల్లడిస్తామని చెప్పారు.

రోగుల సహాయకులకు పాస్ తప్పనిసరి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి రోగులతో వచ్చే సహాయకులకు పాస్ తప్పని సరి అని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ తెలిపారు. శుక్రవారం ఆయన రోగులతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడారు. రోగి వెంట ఉండే వారికి ఆస్పత్రి ఇచ్చే పాస్ తప్పని సరిగా తీసుకోవాలన్నారు. ఒక్కరికే పాస్ ఇస్తామన్నారు. రోగి బందులు ఎవ్వరూ మత్తుపానియాలు, గుట్కా వంటి పదార్థాలను ఆస్పత్రి ప్రాంగణంలోకి తీసుకురాకూడదని, వినియోగించరాదని తెలిపారు. ఆస్పత్రిలో రోగుల అవయవ దానం గురించి దాని యొక్క లాభాలు గురించి మరల పదిమందికి జీవితాన్ని అవయవదానం ద్వారా ఇవ్వడం గురించి ప్రజల్లో చైతన్యం కల్పించారు.

సాయిభార్గవను సత్కరిస్తున్న వర్సిటీ అధ్యాపకులు

దృఢ సంకల్పం, కష్టపడేతత్వం ఉంటే సర్వీసెస్ సాధ్యమే

సివిల్స్ ర్యాంకర్ సాయిభార్గవ

ప్రజాశక్తి-గుంటూరు

సివిల్స్‌లో సత్తాచాటాలనుకునే అభ్యర్థులకు దృఢ సంకల్పం, కష్టపడే తత్వం, సరైన గైడెన్స్ ఉంటే సర్వీస్ సులభంగా సాధించవచ్చని, సివిల్ సర్వీసెస్ ఆలిండియా ర్యాంకర్ శనగవరపు సాయిభార్గవ అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో పోటీ పరీక్షలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీసెస్ సాధించిన సాయిభార్గవ మాట్లాడుతూ తాను నాలుగో ప్రయత్నంలో సివిల్స్‌లో ర్యాంక్ సాధించానని తెలిపారు. ఏడాది పాటు చదివి పరీక్షలో విజయం సాధించకపోతే నిరాశ చెందకూడదని, ఓర్పు, సహనంతో మళ్లీ మళ్లీ ప్రయత్నించాలన్నారు. పాత ప్రశ్నాపత్రాలను బాగా ప్రాక్టీస్ చేయడం వలన ప్రశ్నల సరళి అర్థం అవుతుందన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా ఎలా ప్రిపేర్ అవ్వాలో తెలియాలంటే మాత్రం నిపుణుల గైడెన్స్ తీసుకోవాలన్నారు. సివిల్స్ పరీక్షలో మెరవాలంటే శ్రమ, శ్రద్ధ, అంకితభావం, సొంత ప్రతిభతోనే రాణించగలరని పేర్కొన్నారు. సివిల్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులు ఎన్ని పుస్తకాలు చదివాం.... ఎన్ని గంటలు చదివామన్నది కొలమానం కాకుండా సబ్జెక్టల విశ్లేషణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతి చిన్న అంశాన్ని క్షుణ్ణంగా చదివి పూర్తి అవగాహన పొందాలన్నారు. సొంతంగా ప్రిపేర్ అయ్యే విద్యార్థులు సబ్జెక్టులపై అవగాహన ఉన్న సీనియర్లు, ఇప్పటికే సర్వీస్‌లో ఉన్నవారి సలహాలు తీసుకోవటం మంచిదన్నారు. సివిల్స్ సాధించాలనే విద్యార్థులు ముందుగా సిలబస్‌ను పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. కరెంట్ అఫైర్స్, ప్రసుత పరిణామాలను ఎప్పటికప్పుడు వాటిపై పట్టు సాధిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అడ్వైజర్, ఏపీ మాజీ డీజీపీ మాలకొండయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆర్‌విఆర్ జెసిలో ఫేర్‌వెల్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఇంజినీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఉత్సాహంగా ఫేర్‌వెల్ వేడుకలు జరిగాయి. వివిధ విభాగాల విద్యార్థులు వేర్వేరుగా నిర్వహించిన వేడుకలలో ఉపాధ్యాయులను సన్మానించుకొని, వారి విద్యాసమయంలో జరిగిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. గీతాలపాన, నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్య ఒకమైలు రాయిలాంటిదన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

13న క్విట్ కార్పొరేట్, క్విట్ మోడీ నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

వ్యవసాయరంగాన్ని, ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పటానికి వ్యతిరేకిస్తూ క్విట్ కార్పొరేట్-క్విట్ మోడీ నినాదంతో ఈ నెల13 తేదీన గుంటూరులోని లాడ్జి సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహిసున్నట్లు అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నాయకులు వెల్లడించారు. శుక్రవారం బ్రాడీపేటలోని పిఎల్ రావు భవన్‌లో అఖిల పక్షల రైతు, కార్మిక సంఘాల సమావేశం పాటిబండ్ల కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, వ్యవసాయ విశ్రాంత శాస్త్రవేత్త ఎన్. వేణుగోపాలరావు, ఏఐకెఎంఎస్ నాయకులు మన్నవ హరిప్రసాద్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వేల్పూరి నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. .లక్ష్మణరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.హనుమంత రావు, ఏ.అరుణ్‌కుమార్, కౌలు రైతు సంఘం నాయకులు పాశం రామారావు, బి.రామ కృష్ణ.కె.జగన్నాథం, కే.విఠల్‌రెడ్డి తది తరులు పాల్గొని మాట్లాడుతూ గతంలో బ్రిటీషు పాలకులు దేశాన్ని దోచుకుతిన్నారని, ఇప్పుడు కార్పొరేట్లు దోచుకుంటున్నారన్నారు. నాటి బ్రిటీషు వారిని తరిమికొట్టినట్లు నేడు కార్పొరేట్లను కూడా తరిమి కొట్టాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతుందని మండిపడ్డారు. రద్దు చేసిన మూడూ వ్యవసాయ చట్టాలను దొడ్డిదారని మళ్లీ ప్రకటించిందని, వ్యవసాయ మార్కెట్ల చట్టాన్ని విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు అనుకూలంగా మార్పులు చేసిందన్నారు. కేంద్రం ఈ ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి ఎత్తివేసిందన్నారు. ఎరువులు పరికరాల సబ్సిడీపై కోత విధించిందని, పది సంవత్సరాలు దాటిన ట్రాక్టర్లపై నిషేధం విధించిందని, ఎఫ్‌సిఐ తదితర గోడౌన్లలను అదానీకి అప్పగించిందన్నారు. ఈ ఏడాది ఎగుమతి చేయాల్సి మిరపకాయలు, మామిడి, పొగాకు, పప్పు ధాన్యాలు, శనగలు వంటి ధరలన్నీ పడిపోయాయన్నారు. వ్యాపారులంతా ఏకమై ధరలు కోతకోశారన్నారు. డాక్టర్ స్వామినాదన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, పంట రుణాలు రద్దు చేయాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, తదితర డిమాండ్లతో 13న ఉదయం 10 గంటలకు జరిగే నిరసనలో రైతులు, కార్మికులు, ఇతర వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మోటార్లకు తక్షణం మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పచ్చని పంట పొలాలకు నీరు అందించే ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం మోటార్లను ఏపీ రైతు, కౌలు రైతు సంఘం నాయకులు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం ద్వారా 3769 ఎకరాలకు సాగునీరు అందించే వాటర్ పంపు సెట్లు పాడైపోయి, పైపులకు రంధ్రాలు పడి నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకు సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు పాడైన మోటార్ పంపుసెట్లను రిపేరు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని విమర్శించారు. 3000 ఎకరాలకు పైబడి సాగునీరు అందించే ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం నేడు తాడేపల్లి మండల ప్రాంతంలో రియల్ ఎస్టేట్ బూమ్ రావడంతో, వ్యవసాయ భూములు తగ్గి, ఇప్పుడు 2000 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందని అన్నారు. ఆగస్టు నెల ప్రారంభమై పది రోజులు గడుస్తున్న రైతుల పొలాలు ఎండిపోతున్న, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం ద్వారా సాగునీరు అధికారులు వదలడం లేదని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం 82 వేల కోట్ల బ నకచర్ల ప్రాజెక్టు గురించి మాట్లాడుతుంటే కానీ, రైతు పొలాలకు నీరు అందించే ఇలాంటి చిన్న పంపింగ్ స్కీమ్ మోటార్లను రిపేరు చేయడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.పంట కాలువలలో పేరుకుపోయిన తూటుకాడను తొలగించేందుకు నిధులు హెచ్చించని రాష్ట్ర ప్రభుత్వం బనకచర్ల గురించి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందన్నారు. వెంటనే పాడేనా మోటార్లను రిపేరు చేయించి, వాటర్ పైప్ లైన్లు మార్చి, రైతుల పొలాలకు సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేస్తుంది అన్నారు. ఏపీ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1967లో ఏర్పడిన ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం తాడేపల్లి మండలంలోని ఐదు గ్రామాలకు ఐదు మోటార్ల ద్వారా సాగునీరు అందించేదని అన్నారు. సంవత్సరానికి రెండు పంటలు పండే క్రమంలో రియల్ ఎస్టేట్ రంగం రావడంతో బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణాలు పెరిగాయన్నారు. పరిసరాలలో వాడిన వ్యర్థపు నీరు పంట కాలవలో పెడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. పంపింగ్ స్కీం వద్ద ఉన్న ఐదు మోటార్లకు గాను, ప్రస్తుతం రెండు మోటార్లు మాత్రమే పనిచేస్తున్నాయని అన్నారు. నీటిపారుదల అధికారులు స్పందించి, పాడైన మోటార్లను రిపేరు చేసి, పంట కాలువలో వ్యర్థాలు కలవకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జూన్, జూలైలో సాగునీరు అందించాల్సి ఉన్నా, ఆగస్టు నెల పది రోజులు పైబడి గడుస్తున్న ఇప్పటికీ సాగునీరు అందించడం లేదని ఆయన విమర్శించారు. వెంటనే ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం ద్వారా రైతుల పొలాలకు నీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, రైతు సంఘం మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పాడైన మోటార్లను పరిశీలిస్తున్న ఏపీ రైతు, కౌలు రైతు సంఘం నాయకులు

కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ కోసం 11న ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు : నిలిచిపోయిన కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను వెంటనే పునఃప్రారంభించాలని తదితర డిమాండ్లతో ఈనెల 11న తాడేపల్లిలోని ఇంటర్ విద్య కమిషనరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్ (475) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిఎల్.మాణిక్యం, ఆర్గనైజింగ్ కార్యదర్శి బిజే.గాంధీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కాలేజి అధ్యాపకుల్లో 70 శాతం మంది కాంట్రాక్ట్ విధానంలోనే ఏళ్ల తరబడి పనిచేస్తున్నామని, ప్రైవేటు కాలేజిలకు ధీటుగా ఫలితాల సాధనలో, విద్యార్థుల సంఖ్యను పెంచటంలోనూ కాంట్రాక్ట్ అధ్యాపకులు కృషి ఉందన్నారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు 2023 అక్టోబర్ 21న ప్రభుత్వం 114 జిఒ ఇచ్చిందన్నారు. జిఒ ఆధారంగా అన్నిశాఖలలో క్రమబద్ధీకరణ పూర్తయ్యి కేవలం విద్యాశాఖలో ఎన్నికల కోడ్ కారణంగా ప్రక్రియ నిలిచిందన్నారు. కావున క్రమబద్ధీకరణ ప్రక్రియను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా 2019 నుండి 12 నెలలకు 10రోజుల బ్రేక్‌తో రెన్యువల్ ఉత్తర్వులు విడుదల చేసేశారని, కానీ 2023 విద్యాసంవత్సరం నుండి కేవలం 11నెలలు మాత్రమే రెన్యువల్ ఉత్తర్వులు విడుదల చేస్తున్నారన్నారు. దీని వల్ల కాంట్రాక్ట్ అధ్యాపకులు నష్టపోతున్నామని చెప్పారు. కావున 12 నెలల రెన్యువల్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. 2024-25 సంవత్సరం మే నెలలో పనిచేసినందుకుగాను పెండింగ్ వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ వయస్సు అన్ని శాఖల్లో మాదిరిగా 62 ఏళ్లకు పెంచాలని తదితర డిమాండ్లతో జరిగే ధర్నాలో కాంట్రాక్ట్ అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. క్రమబద్ధీకరణ, ఇతర సమస్యలపై నూతన ప్రభుత్వానికి అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందించని నేపథ్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు ఉపా ధ్యాయ, అధ్యాపక కార్యదర్శి సంఘాలు పూర్తి మద్దత్తు తెలియజేస్తున్నాయని తెలిపారు.